


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

20 ఆదివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజా సేవకుల తరపున కళారూపాల ప్రచారం

**పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఐ.వి.**



**విఆర్ పురం-సత్య నిష్ఠ:** పోలవరం జిల్లా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను చైతన్యం చేయడానికి కళారూపాలను ఆయుధంగా ఉపయోగించి, ప్రజానాట్యమండలి పనిచేస్తుందని, పిఎన్ఎం పోలవరం జిల్లా కార్యదర్శి ఐ.వి. అన్నారు. సిహెచ్.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన వి ఆర్ పురం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూగ్రామాల్లో ప్రజా సేవకులుగా ఉండి, నీతి నిజాయితీగా, ప్రజల్లో మమేకమై పని చేస్తున్నటువంటి నిస్వార్థపరులను, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రజానాట్యమండలి, కళారూపాలు తయారుచేసి ప్రచారం చేస్తుందని, ఐ.వి. ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం మండల కార్యదర్శి సిహెచ్.పవన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సోయం చినబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు కారం కన్నారావు, ఆసు లక్ష్మయ్య, డి.అచ్యుతరావు, సున్నం నరసయ్య, శిరీష, వూకే రాజు, రామ్ చరణ్, సంజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి ఉత్తమ్

- **కోదాడ సభలో ప్రకటనకు మార్మోగిన హర్షధ్వానాలు**
- **మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించడాన్ని మించిన ఆనందం లేదు**
- **దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగం వచ్చే వరకు అండగా ఉంటాం**
- **కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం: మంత్రి శ్రీధర్‌బాబు**
- **350 కంపెనీల ద్వారా 5,725 మంది అభ్యర్థుల ఎంపిక**




**కోదాడ - సెప్టెంబర్ 19: (సత్యనిష్ఠ)** తెలంగాణ రాష్ట్రం లో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోదాడ లో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేయగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్‌కు లభించిన భారీ ఆధిక్యమే ఈ ప్రాంతంలో పార్టీకి ఉన్న ప్రజా బలానికి నిదర్శనమని ఉత్తమ్ పేర్కొన్నారు. లక్షకు పైగా మెజారిటీ సాధించడం లో ఈ రెండు నియోజకవర్గాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదం తో రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అనంతరం మెగా జాబ్ మేళా ప్రాముఖ్యత ను వివరిస్తూ, గ్రామీణ యువత కు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందుబాటు లోకి తీసుకు రావడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం, రహదారులు వేస్తాం, ఎత్తి పోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించి నప్పుడు కలిగే ఆనందం వీటన్నింటి కంటే గొప్పది అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. మెగా జాబ్ మేళా కు దాదాపు 365 కంపెనీల ను ఆహ్వానించ గా, సుమారు 350 కంపెనీలు స్పందించి కోదాడ కు వచ్చాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్లను తయారు చేసే తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ వంటి బహుళ జాతి సంస్థలు హైదరాబాద్ లో కార్యకలాపాలు నిర్వ హిస్తున్నాయని, వాటికి పెద్ద సంఖ్య లో ఇంజినీర్లు అవసరమవు తున్నారని చెప్పారు. అయితే కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల వంటి ప్రాంతాల కు చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆ సంస్థల ను నేరు గా సంప్రదించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని వివరించారు. మన యువత కంపెనీల వద్దకు వెళ్ల లేని పరిస్థితి ఉంటే, కంపెనీల నే యువత వద్దకు తీసుకు రావాలి. యువత, పరిశ్రమల మధ్య నేరుగా అను సంధానం కల్పించాల నే ఆలోచన తోనే ఈ మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశా అని ఉత్తమ్ తెలిపారు. తాను, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి దశాబ్దాలు గా ఏర్పరచు కున్న పరిచయాల ను ఉపయోగించి వివిధ కంపెనీల ప్రతినిధుల తో మాట్లాడామని చెప్పారు. పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్‌తో పాటు ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా కంపెనీల ను కోదాడ కు తీసుకు రావడం లో సహక రించాయని వివరించారు. హైదరాబాద్ కు దూరంగా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కు సమీపం లో ఉన్న కోదాడ కు వందలాది కంపెనీల ను రప్పించడం సాధారణ విషయం కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు ఖమ్మం ప్రాంతం లోని నిరుద్యోగ యువత కు ఈ అవకాశం పై అవగాహన కల్పించేందు కు పత్రిక లు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించా మని చెప్పారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూఆర్ కోడ్ లను పెద్ద ఎత్తున అందుబాటు లోకి తీసు కొచ్చా మని తెలిపారు.

జాబ్ మేళా విజయ వంతానికి కృషి చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం తోనే తమ బాధ్యత ముగిసి పోదని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నా కార్యాలయం తో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలి. ఈ రోజే ఉద్యోగం వచ్చినా, పరిశీలించి తరువాత అవకాశం కల్పిస్తా మని కంపెనీ చెప్పినా మేము అన్ని విషయాలపై సమాలోచనలు చేస్తాం. యువతకు ఉద్యోగం లభించే వరకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.కోదాడ తో తన కున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఉత్తమ్, 32 సంవత్సరాల క్రితం 1994 లో తొలి సారిగా ఇక్కడి నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు.

కోదాడ లో త్వరలో'టాస్క్' కేంద్రం కోదాడ లో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. స్థానిక యువత కు పరిశ్రమల అవసరాల కు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడ మే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు. మెగా జాబ్ మేళా లో మాట్లాడిన శ్రీధర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన కు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఎంపికైన అభ్యర్థుల కు ఉద్యోగ నియామక పత్రాలను అంద జేశారు. జాబ్ మేళా లో పాల్గొన్న 350 కి పైగా కంపెనీ లు దాదాపు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమని శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి వారం రోజులు గా నిరంతరం శ్రమించిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం ఒక్కటే ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రైవేటు రంగం కూడా ముందు కొచ్చి ఉపాధి అవకాశాల కల్పన లో కీలక పాత్ర పోషించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హత లు కలిగిన యువత కు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించాలన్నారు. వంద లాది కంపెనీల ను గ్రామీణ యువత వద్ద కు తీసు కొచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ని శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కంపెనీ లు జాబ్ మేళా లో పాల్గొనే లా ఉత్తమ్ వ్యక్తి గతంగా పలుమార్లు సంప్రదింపులు జరిపారని చెప్పారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడ లో వీలైనంత త్వరగా 'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రం స్థానిక యువత కు నైపుణ్య శిక్షణ అందించే ప్రధాన వేదిక గా మారడం తో పాటు వారిని పరిశ్రమల అవసరాల కు అను గుణంగా తీర్చి దిద్దు తుందని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందు కున్న యువత వాటిని తమ జీవిత ప్రయాణం లో తొలి అడుగు గా భావించాల ని శ్రీధర్‌బాబు సూచించారు. నిరంతరం కొత్త నైపుణ్యాల ను నేర్చు కుంటూ కష్ట పడి పని చేయాలని కోరారు. ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారి లో కొందరు భవిష్యత్తు లో పారిశ్రామిక వేత్తలు గా ఎదిగి, తిరిగి కోదాడ కు వచ్చి మరి కొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వాలంటర్ల విశేష కృషి అభినంద నీయమన్నారు.

# ప్రజల మదిలో చెరగని ముద్ర రణబోతు బిక్షారెడ్డి

- కరుడుగట్టిన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ 5వ వర్ధంతి



**కోదాడ - సెప్టెంబర్ 19 (సత్యనిష్ట)** కోదాడ డివిజన్ వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసిన వ్యక్తి కామ్రేడ్ రణబోత్ భిక్షారెడ్డి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం మాజీ గ్రామ శాఖ కార్యదర్శి గా, మాజీ కో-ఆపరేటివ్ బ్యాంకు సభ్యులుగా, రైతు సంఘం మండల నాయకుడిగా పని చేసి ప్రజల మదిలో స్థానం సంపాదించుకున్నారు. కామ్రేడ్ రణబోత్ భిక్షమా రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ను స్మరించు కుంటూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేసి నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ చేసే పోరాటం లో, క్రియా శీలకంగా పని చేసే వారన్నారు సిపిఎం పార్టీ అను బంధం కార్మిక సంఘాన్ని నిర్మాణం చేయడం లో ప్రముఖ బాధ్యత వహించారని, వారి ఆశయ సాధన కోసం గ్రామ యువజన రైతు సంఘం నాయకులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్, కార్మిక సంఘం నాయకులు పుచ్చ అంజయ్య, డ్రైవింగ్ యూనియన్ నాయకుడు ఎస్.కె సర్దార్ హుస్సేన్, శాఖ యువజన సంఘం కార్యదర్శి రణబోతు సతీష్ రెడ్డి, రైతు సంఘం రంగారెడ్డి, శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ భారతిని సందర్శించిన ఎంజీయూ విద్యార్థులు

**మర్రిగూడ-సత్య నిష్ఠ**

మర్రిగూడ మండలంలోని గ్రామ భారతిని నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎమ్మెస్ డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్) డాక్టర్ నవీన్ రావు సమక్షంలో విద్యార్థులు గ్రామభారతిలోని ప్రకృతి వ్యవసాయం విద్యార్థుల యొక్క స్థితిగతులపై పర్యవేక్షణ చేయడం జరిగింది ఈ యొక్క సందర్భంగా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో నాలుగు గోడల మధ్య విద్యాభ్యసించడం ద్వారా కేవలం వారికి విద్య మాత్రమే వస్తుంది వివిధ గ్రామాలలో పర్యవేక్షించి గ్రామాలలో ఉన్న గ్రామ అభివృద్ధి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వారికి సమస్యల పట్ల అవగాహన తెలుస్తుందని భవిష్యత్తులో సమస్యలు వస్తే ఎలా ఎదుర్కోవాలని ఆలోచన వస్తుందని అందుకోసమే సోషల్ వర్క్ విద్యార్థులను పర్యవేక్షణలో భాగంగానే గ్రామ భారతికి తీసుకొచ్చి ఇక్కడ ఉన్న విద్యార్థుల యొక్క స్థితిగతులు ప్రకృతి వ్యవసాయం వ్యక్తిత్వ వికాసం చేతి వృత్తి పట్ల వారికి ఇచ్చే శిక్షణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పలుస కరుణాకర్. మోహనయ్య . లింగం పాల్వాయి జగత్ రెడ్డి, ఆవాస ప్రముఖ గోలి కిరణ్ గ్రామ భారతి సభ్యులు పాల్గొన్నారు

# భారీ మేగా జాబు మేళ అత్యంత ఘనంగా ప్రారంభం

- ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ స్పీకర్ ప్రసాద్ కుమార్ చైర్మన్ సుఖేందర్ రెడ్డి



**కోదాడ -సెప్టెంబర్ 19 (సత్యనిష్ట)** కోదాడలోని సిసి రెడ్డి కాన్వెంట్ల ఆవరణలో శనివారం నిర్వహించిన భారీ మేగా జాబు మేళ అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉపాధి నియామకం కార్యక్రమాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం లో పలువురు కీలక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. గౌరవ అతిథులు గా ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తదితరులు హాజరైన నిరుద్యోగుల యువకుల ను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల కు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ ప్రముఖుల కంపెనీల ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచి ఉద్యోగాల కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ మేగా జాబ్ మేళాకు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుండి వేలాది సంఖ్య లో నిరుద్యోగులు తరలి వచ్చారు. అభ్యర్థుల తాకిడి తో జాబ్ మేళా ప్రాంగణము కిక్కిరిసి పోయింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులతో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాటు యువకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలి

- రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు అందించాలి




**వి.ఆర్.పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడుతోందని, పెరిగిన ధరలను వెంటనే తగ్గించి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో శనివారం రేకపల్లి జంక్షన్ నుంచి ర్యాలీ, మానవహారం నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహిసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమణి మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య కుటుంబాలు కనీస ఆహారం కూడా తీసుకోలేని పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడ్డు ధర రూ.8కు చేరిందని, కందిపప్పు, చింతపండు, వంటనూనె, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు పెరగడంతో మహిళలపై ఆర్థిక భారం మరింత పెరిగిందన్నారు. పెరిగిన ధరలను నియంత్రించడంతో పాటు రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కారణంగా మహిళలు పౌష్టికాహారం తీసుకోలేక రక్తహీనత వంటి సమస్యలతో బాధపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ధరల నియంత్రణకు చర్యలు చేపట్టి పేదలకు అందుబాటులో నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతి, మండల కార్యదర్శి రమాదేవి, దారమ్మ, పులిబద్రమ్మ, మాజీ సర్పంచ్ గొర్రె శ్రీదేవి, అచ్చమ్మ, వీరమ్మ సున్నం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ భారతిని సందర్శించిన ఎంజీయూ విద్యార్థులు

**మర్రిగూడ సత్య నిష్ఠ**

మర్రిగూడ మండలంలోని గ్రామ భారతిని నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎమ్మెస్ డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్) డాక్టర్ నవీన్ రావు సమక్షంలో విద్యార్థులు గ్రామభారతిలోని ప్రకృతి వ్యవసాయం విద్యార్థుల యొక్క స్థితిగతులపై పర్యవేక్షణ చేయడం జరిగింది ఈ యొక్క సందర్భంగా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో నాలుగు గోడల మధ్య విద్యాభ్యసించడం ద్వారా కేవలం వారికి విద్య మాత్రమే వస్తుంది వివిధ గ్రామాలలో పర్యవేక్షించి గ్రామాలలో ఉన్న గ్రామ అభివృద్ధి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వారికి సమస్యల పట్ల అవగాహన తెలుస్తుందని భవిష్యత్తులో సమస్యలు వస్తే



ఎలా ఎదుర్కోవాలని ఆలోచన వస్తుందని అందుకోసమే సోషల్ వర్క్ విద్యార్థులను పర్యవేక్షణలో భాగంగానే గ్రామ భారతికి తీసుకొచ్చి ఇక్కడ ఉన్న విద్యార్థుల యొక్క స్థితిగతులు ప్రకృతి వ్యవసాయం వ్యక్తిత్వ వికాసం చేతి వృత్తి పట్ల వారికి ఇచ్చే శిక్షణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పలుస కరుణాకర్. మోహనయ్య . లింగం పాల్వాయి జగత్ రెడ్డి, ఆవాస ప్రముఖ గోలి కిరణ్ గ్రామ భారతి సభ్యులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఉత్తమ్ లక్ష్యం

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**కోదాడ-సెప్టెంబర్ 19 (సత్య నిష్ట)**

తెలంగాణలో ఏ ప్రాంతంలో నిరుద్యోగులుగా ఉన్న యువతకైనా ఏ విధంగానైనా ఉపాధి కల్పించాలని, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే తపనతోనే మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంత పెద్ద జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కోదాడ సీసీ రెడ్డి కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని తీసుకొని మా అందరినీ ఆహ్వానించి, యువతను కలుసుకునే అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సంవత్సరం వారు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నా.. తీవ్రమైన ప్రభావంతోనే మన ప్రాజెక్టులు నిలబడ్డాయన్నారు. చాలా మంది రైతాంగం ఇంకా రెండు పంటలు వేయాలని ఎదురు చూస్తున్నారని, 24 గంటలు వేసిన పంటలను ఏ విధంగానైనా కాపాడాలనే తపనతోనే శాఖ మంత్రిగా పనిచేస్తున్నారని కొనియాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వడ్లు కొనుగోలు చేసిన ఘనత ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. తాము ఎప్పటికప్పుడు మంత్రి ఉత్తమ్ తో చర్చిస్తూ ఉంటామని, ఎక్కడ నోట్ల పాటలు ఉన్నాయి, ఏం చేద్దాం అనే అంశాలపై మాట్లాడుకుంటామన్నారు.
అందరి లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలో రైతుల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయడమేనని ఈ సందర్భంగా మనవి చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలవరం గిరిజన నిర్వాసితులకు ఓటిఎస్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ద్రోహం

- రాజ్యాంగ హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన ఆదివాసీలను పునరావాస ప్రక్రియ నుండి తప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్రను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు తీవ్రంగా ఖండించారు. మండలంలోని రేకపల్లి బొప్పన భీమయ్య కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ గిరిజనేతరులకు అమలు చేస్తున్న వన్ టైమ్ సెటిల్మెంట్ విధానాన్ని ఏజెన్సీ ప్రాంత గిరిజన కుటుంబాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించడం రాజ్యాంగ ఉల్లంఘన, గిరిజన తెగల ఉనికికే ప్రమాదకరంగా మారుతుందని ఆయన అన్నారు.
గిరిజనుల జీవితం అడవి, భూమి, కమ్యూనిటీ వ్యవస్థతో ముడిపడి ఉంది. ఓ టి ఎస్ పేరిట కొంత నగదు చేతిలో పెట్టి తరిమేస్తే, గిరిజనులు తమ సంస్కృతిని, కమ్యూనిటీ మూలాలను కోల్పోయి అనాథలవుతారు.ప్రస్తుత ధరల ప్రకారం ప్రభుత్వం ఇచ్చే అరకొర నగదుతో బయట సెంటు భూమి గానీ, ఇల్లు గానీ కొనుగోలు చేయలేరాని ఆర్థిక అవగాహన లేని గిరిజనులు దళారుల చేతిలో మోసపోయి ఉన్న డబ్బును కోల్పోయి శాశ్వత దారిద్ర్యంలోకి నెట్టబడతారు.
పునరావాస ఆర్ అండ్ ఆర్ కాలనీలలో లభించే బడులు హాస్పిటల్లో నీటి సదుపాయాలు, రోడ్లు మరియు ప్రభుత్వం కల్పించాల్సిన ప్రత్యమ్నాయ జీవనోపాధి హక్కులను గిరిజనులు శాశ్వతంగా కోల్పోతారు.
ల్యాండ్ అక్విజిషన్ ఆర్ అండ్ ఆర్ చట్టం 2013 యాక్ట్ ఉల్లంఘన ఈ చట్టంలోని సెక్షన్ 41, 42 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనులను సాధ్యమైనంతవరకు నివాసాల నుండి ఖాళీ చేయించకూ డదు. ఒకవేళ చేయాల్సి వస్తే వారికి "భూమికి భూమి" పక్కా ఇల్లు మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీలలో 28 రకాల మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వం యొక్క చట్టబద్ధమైన బాధ్యత. నగదు ఇచ్చి చేతులు దులుపుకోవడం చట్ట విరుద్ధం అవుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల స్వయం ప్రతిపత్తిని, ప్రత్యేక రక్షణలను ఐదో షెడ్యూల్ హామీ ఇస్తుంది. ఓ టి ఎస్ ద్వారా గిరిజనులను మైదాన ప్రాంతాలకు చెల్లాచెదురు చేయడం వల్ల వారి రాజ్యాంగ రక్షణలు, 'షెడ్యూల్డ్ తెగ' హోదా దెబ్బతింటాయి.షెడ్యూల్డ్ ప్రాంతాలలో నిర్వాసితుల పునరావాస విధానంలో ఎలాంటి మార్పులు చేయాలన్నా సంబంధిత గ్రామసభల ముందస్తు ఆమోదం తప్పనిసరిఅని . ప్రభుత్వం గ్రామసభలను కాలరాసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందనీ అన్నారు. గిరిజనేతరులకు భూముల బదిలీని నిరోధించే 1/70 చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తూ, గిరిజనులను ఖాళీ చేయించి ఆ భూములను కార్పొరేట్ సంస్థలకు, ప్రాజెక్టులకు అప్పగించే పరోక్ష కుట్ర ఇందులో దాగి ఉందనీ అన్నారు.జీవో ఎం ఎస్ నెంబర్ 68 లోపాల అమలు? రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధాన ప్రకారం నిర్వాసిత కుటుంబానికి నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఇల్లు, పరిహారం అందించాలి. ఓ టి ఎస్ ద్వారా ఈ జీవో అమలు నుండి ప్రభుత్వం తప్పుకుంటోందనీ ఆయన ఎదోవ చేశారు ఈ సమావేశంలో. సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు. సత్తిబాబు కారం సుందరయ్య, మండల నాయకులు పూనం. ప్రదీప్ కుమార్, గుండుపూడి లక్ష్మణరావు కమ్మ చిచ్చు. సత్యనారాయణ పండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వాలి

- 10 వేల లోపు ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలి

**హైదరాబాద్-సెప్టెంబర్ 19( సత్యనిష్ట)**

గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేయాలని శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ గారిని కలిసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ర్యాంకులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బీసీ విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు.ప్రస్తుతం బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అమలు చేస్తున్న 10 వేల లోపు ర్యాంకు నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని జాజుల లింగంగౌడ్ కోరారు.ర్యాంకు ఆధారంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు పరిమితులు విధించడం వల్ల వేలాది మంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న




పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాత ఫీజు బకాయిలను పూర్తిగా విడుదల చేయడంతో పాటు,ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు.బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యలో సమాన అవకాశాలు కల్పించాలంటే ర్యాంకులతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని,10 వేల ర్యాంకు పరిమితిని పూర్తిగా తొలగించాలని లింగం గౌడ్ స్పష్టం చేశారు.విద్యార్థుల సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జు కృష్ణ,పర్ష హనుమాన్లు, బండి గారి రాజు ఉన్నారు

# వారం రోజుల్లో సీఎం దృష్టికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్య

- డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత
- ఇంటి స్థలంతో పాటు 10 లక్షలు కేటాయించాలి
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి
- రెండవ రోజు దీక్షలకు సిపిఎం మద్దతు



నల్లగొండ-సెప్టెంబర్ 19 (సత్య నిష్ఠ)

నల్లగొండ నగర జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోసం వచ్చే వారం రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస నేత అన్నారు. టియుడబ్ల్యూ జె నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ జర్నలిస్టుల స్థలాల కోసం చేపట్టిన రెండో రోజు దీక్షకు శనివారం నాడు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి జిల్లా మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలిసి నల్లగొండ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. జర్నలిస్టులు అడుగుతున్న ఇళ్లస్థలం న్యాయబద్ధమైనద ని, ధర్మం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయాల్సిన బాధ్యత తాము చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు జర్నలిస్టులు సమాజానికి బ్యాక్ బోన్ పిల్లర్ల వంటి వారన్నారు. నల్లగొండలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న దీక్షల వేదిక నుంచే సీఎం రేవంత్ రెడ్డికి రెండు చేతులు జోడించి కోరుతున్నానని, నల్లగొండలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తానే ముందు ఉండి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం పొందడం ఆత్మగౌరవం అన్నారు.

**మంత్రి కోమటిరెడ్డి జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చి ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలి: మాజీ ఎమ్మెల్యే కంచర్ల**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే నల్లగొండ పట్టణ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, ప్రతి రిపోర్టర్ కు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరఫున రూ.10లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నల్లగొండ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం చేపట్టిన రెండవ రోజు దీక్షలకు సంఘీభావము ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసన సభ్యునిగా ఉన్న కాలంలో 113 మందికి ఇళ్ల స్థలాల పట్టాలకై... డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నాలు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ప్లాట్లు కూడా విభజించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులు అందరి దగ్గర దరఖాస్తులు కూడా స్వీకరించామని.. ఈలోగా ఎన్నికలు రావడంతో పట్టాల పంపిణీ ప్రక్రియ ఆగిపోయిందని తెలియజేశారు.

న్యాయమైన మీ కోరికను తీర్చవలసిన బాధ్యత నేటి మంత్రి, జిల్లా కలెక్టర్ పై ఉన్నదని, రెడీగా ఉన్న ప్లాట్లను ఫైల్ తెప్పించుకొని అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చే యాలని కోరారు.రాజకీయంగా ఎదిగి,ఉన్నత పదవుల్లో ఉన్నవారు అధికారంలో రాగానే జర్నలిస్టులను మర్చిపోతున్నారని.. మీకు న్యాయంగా



రావలసిన ఇళ్లస్థలాల కోసం పోరాటం ఉధ్రుతం చేయాలని సూచించారు సూచించారు. మీకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు ప్రభుత్వం పై పోరాటం చేయాలని అందుకు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ మాజీ శాసనసభ్యుని గా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, మీకోసం ఎక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు..

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షకు సీపీఎం మద్దతు**

సిపిఎం మద్దతు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి , సీపీఎం పార్టీ నాయకులు దండంపెల్లి సత్తయ్య , కేఈపిఎస్ జిల్లా నాయకుడు పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్ న్యాయమైనదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం టియుడబ్ల్యుజె నల్లగొండ జిల్లా కమిటీ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. టియు డబ్ల్యు జె

నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రదానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, , జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, అబ్బోజు మదనాచారి, పిట్టల రామకృష్ణ, వంగాల శ్రీనివాసరెడ్డి, కత్తుల యాదగిరి, చింత యాదగిరి, ఎండీ సయ్యద్, సోమ చంద్రశేఖర్, తెలగమల్ల దశరథ, ఉయ్యాల లింగయ్య గౌడ్, రమేష్, జాజాల కృష్ణ, రమేష్, చెనగోని గిరిప్రసాద్, మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, , సుధాకర్, వెంకన్న, సూరారపు రాంప్రసాద్, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, అశోక్, గంగాధర వెంకటేశ్వర్లు, స్వామి, తాటికొండ సత్తిరెడ్డి, డి ఎస్ యాదవ్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

---

## జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

- డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత

**నల్లగొండ-సెప్టెంబర్ 19 (సత్యనిష్ట)**: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ టి యు డబ్ల్యు జె ( ఐ జె యూ )నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం నల్గొండ పట్టణంలోని కలెక్టరేట్ ఆఫీస్ ముందు రిలే నిరహార దీక్షకు సంఘీభావం తెలియచేస్తూ రిలే దీక్షలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలకు తన మద్దతును ప్రకటించారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలియచేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు..

